హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు





నల్లగండ్ల చెరువు వద్ద నిర్వహించిన ఛట్ పూజలో గాంధీ తదితరులు



అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా..

భాగ్యనగర్‌కాలనీ: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా బీఆర్‌యస్ మ్యానిఫెస్టో ఉందని పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదర్‌నగర్ డివిజన్‌లోని శ్రీ దుర్గా మైసమ్మ ఆలయంలో సోమవారం పూజల అనంతరం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ప్రచారం చేశారు. హైదర్‌నగర్ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హైదర్‌నగర్, రాంనరేష్ నగర్, నందమూరి నగర్, జయభారత్ నగర్, నిజాంపేట్ రోడ్డు, సెవెన్ హిల్స్, అల్లాపూర్ సొసైటీ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు శోభా దుబే, యువ నాయకులు శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి, దేవలతో పాటు సుమారు 200 మంది నాయకులు సోమవారం కార్పొరేటర్ మంజుల, డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కరపత్రాల పంపిణీ

రాయదుర్గం: అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని మరోసారి ఆశీర్వదించాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కోరారు. గచ్చిబౌలి డివిజన్‌లోని గోపన్‌పల్లి తండా, సోఫాకాలనీలలో ఓటర్లను కలిసి పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరోసారి అవకాశం కల్పిస్తే సమస్యలు లేకుండా చేస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజునాయక్, రమేష్‌గౌడ్, యాదగిరి, అనిల్, అనిల్‌సింగ్ పాల్గొన్నారు

ఛట్ పూజలో..

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నల్లగండ్ల చెరువుకట్టపై ఏర్పాటు చేసిన ఉత్తర భారతీయుల ఛట్ పూజలో ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలో బిహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ తదితర ప్రాంతాలకు చెందిన వారు పాల్గొన్నారు. సూర్య భగవానుడిని ఆరాధించడం వలన దీర్ఘకాలిక వ్యాధులు నయం అవుతాయని భక్తులు విశ్వాసం అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణరావు, వాసిలి చంద్రశేఖర్‌ప్రసాద్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట, భిక్షపతి ఎన్‌క్లేవ్, మిథిన్ ఎన్‌క్లేవ్, జవహర్ నగర్, కైలాష్‌నగర్, వీకర్ సెక్షన్ కాలనీలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, కార్యకర్తలు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరికెపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రవీందర్‌రావు, లక్ష్మినారాయణ గౌడ్, జనార్దన్‌రెడి యూసుఫ్ పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం అందించండి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని అపార్టుమెంట్స్, విజయ్‌నగర్ కాలనీలో బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి గాంధీ సతీమణి శ్యామలదేవి, తనయుడు పృథ్వీ, కోడలు భార్గవి, తనయ ప్రణీతలు ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రం అందజేసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు తదితరులుపాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి

మియాపూర్ : కారు గుర్తుకు ఓటువేసి అభ్యర్థి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. మియాపూర్‌లోని డైనమిక్ కాలనీ, అభయాంజనేయస్వామి కాలనీలో ప్రచారం చేశారు.



చందానగర్ డివిజన్ పరిధిలో.. ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో గాంధీ కుటుంబ సభ్యులు



గోపన్‌పల్లి తండా, సోఫాకాలనీలో ప్రచారంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా, నాయకులు



శోభకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ మంజుల

ఇంటి వద్దకే పోలింగ్ బూత్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రారంభమైంది. 80 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. నియోజకవర్గంలో 80 ఏళ్లకు పైబడిన వారు 344, వికలాంగులు 32 మంది మొత్తం 376 మంది ఉన్నారు. హోం ఓటింగ్ కోసం 12 బృందాలు ఏర్పాటు చేసినట్లు శేరిలింగంపల్లి రిటర్నింగ్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .ఓటు వేసేందుకు సమ్మతి తెలిపిన వారికి మాత్రమే సౌకర్యం కల్పిస్తామని, హోం ఓటింగ్‌ను పోస్టల్ బ్యాలెట్ ద్వారా సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు హోమ్ ఓటింగ్ ముగుస్తుందని, ఓటింగ్ ప్రక్రియను వీడియోలో చిత్రీకరిస్తామని తెలిపారు. ఐదుగురు సభ్యులు గల బృందంలో ప్రిసైడింగ్ ఆఫీసర్, మైక్రో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని తెలిపారు.

కూలిన హైట్ గేజ్.. రాకపోకలకు అంతరాయం

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నున్న హైట్ గేజ్ ఆదివారం రాత్రి కూలిపోయింది. భారీ వాహనం హైట్ గేజ్‌ను ఢీకొనడంతో కిందపడి ట్రాఫిక్ స్తంభించింది. 45 నిమిషాల పాటు రాకపోకలు ఆగిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు తిరిగి హైట్ గేజ్‌ను ఏర్పాటు చేసి రాకపోకలు సాగేలా చూశారు.

65 కేజీల గంజాయి సీజ్.. ఒకరి అరెస్ట్

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లింగంపల్లి దూబే కాలనీ వద్ద ఓ వ్యక్తి నుంచి 65 కేజీల గంజాయి పట్టుకున్నామని శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర అహ్మద్‌నగర్‌కు చెందిన సురజ్ నవరత్ర (23) ఒరిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి ముంబాయికి వెళ్ళే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తున్నాడు. ఈ క్రమంలో లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో దిగి పరిసర ప్రాంతాలలో విక్రయించడానికి తరలిస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది గమనించారు. పెద్ద బస్తాలతో నిల్చుని ఉండడంతో అనుమానం వచ్చి తనిఖీ చేయగా 65 కేజీల గంజాయి ప్యాకెట్లు కనబడ్డాయి. అతనిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకున్నారు. ఇప్పటి వరకు శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 198 కేజీల గంజాయి సీజ్ చేశామన్నారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, ఎస్ఐలు వీరబాబు, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100 ద్వారా లేదా సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444కు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.





వివేకానందనగర్‌లో జరిగిన భారీ రోడ్ షోలో శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్, బీజేపీ నాయకులు

బీజేపీ గెలుపు ఖాయం

భారీ రోడ్ షోలో పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్



కూకట్‌పల్లి: శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ సోమవారం వివేకానందనగర్ కమాన్ నుంచి భారీ రోడ్ షో నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, యువకులతో మొదలైన ఈ రోడ్ షో వివేకానందనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ, జలకన్య హోటల్, పాపిరెడ్డినగర్, రిక్షాపుల్లర్స్ కాలనీ, వెంకటేశ్వరనగర్, రామకృష్ణ నగర్, మాధవరం కాలనీ మీదుగా సాగింది. అడుగడుగునా మంగళ హారతులతో రవికుమార్ యాదవ్‌కి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

చందానగర్‌లో ఇంటింటి ప్రచారం

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమీనగర్, చందానగర్‌లలో బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం నాయకులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రచారం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో కసిరెడ్డి సింధూరెడ్డి, నూనె సురేందర్, రాంరెడ్డి, వేణుగోపాల్, ఆళ్ల శ్రీవాణి, కసిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, గూడూరి త్రినాథ్, మల్లేష్, వనమా శ్రీనివాస్, శివకుమార్ వర్మ, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు

రాయదుర్గం: బీజేపీలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ స్పష్టం చేశారు. మసీదుబండలోని బీజేపీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్‌లోని గోపన్‌పల్లితండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పండునాయక్, శ్యామ్ రాథోడ్, మదన్‌నాయక్, శంకర్, రాజునాయక్‌లు బీజేపీ రంగారెడ్డిజిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హన్మంతునాయక్ ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాణి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో..

హఫీజ్‌పేట్ : బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్‌ను గెలిపించాలని హఫీజ్‌పేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ కోరారు. సోమవారం డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కావాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. నాయకులు మహేష్ యాదవ్, శ్రీధర్‌రావు, రవి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, జగన్, బాబురెడ్డి, వరప్రసాద్, ఉమ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన గోపన్‌పల్లితండాకు చెందిన నాయకులతో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



చందానగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కసిరెడ్డి భాస్కరరెడ్డి, సింధూరెడ్డి తదితరులు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని భవ్యాస్ తులసివనం, నవోదయ కాలనీ, శంషీగూడ ప్రాంతాల్లో సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పర్యటిస్తున్న జగదీశ్వర్ గౌడ్

తులసివనం గేటెడ్ కమ్యూనిటీలో..

కూకట్‌పల్లి: తులసివనం గేటెడ్ కమ్యూనిటీలో సోమవారం జరిగిన సమావేశంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసివనం సమస్యల్ని జగదీష్‌గౌడ్ దృష్టికి తీసుకురాగా ఆయన గెలిచిన అనంతరం సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యాకల్పన, శిరీష సత్తూర్, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

హఫీజ్‌పేట్ : తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి గిఫ్ట్‌గా ఇవ్వాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలో ప్రేమ్‌నగర్ బి బ్లాక్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను మైపాల్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన సుమారు 250 కుటుంబాలు జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

వడ్డెర సంఘం సమస్యలు పరిష్కరించాలని వినతి

శేరిలింగంపల్లి వడ్డెర సంఘం నాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

కార్పొరేటర్ ప్రచారం

మియాపూర్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. మియాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ప్రచారం చేశారు.

మయూరినగర్‌లో..

మియాపూర్‌లోని మయూరినగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ కుమార్తె వి. హారిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల కరపత్రాలను అందజేసి హస్తం గుర్తుకు ఓటువేయాలని కోరారు.

ఎల్లమ్మబండలో ర్యాలీ

భాగ్యనగర్‌కాలనీ: శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సోమవారం ఎల్లమ్మబండలోని పలు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. శివమ్మ కాలనీ, కమలమ్మ కాలనీ, దత్తాత్రేయ కాలనీ, జన్మభూమి కాలనీ, జయశంకర్ కాలనీ తదితర ప్రాంతాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఖానామెట్‌లో ఆత్మీయ సమ్మేళనం

మాదాపూర్: శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. మాదాపూర్‌లోని ఖానామెట్‌లో సోమవారం సీపీఐ నారాయణతో కలసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.



మయూరినగర్‌లో ప్రచారం చేస్తున్న హారిక



ప్రేమ్‌నగర్ పార్టీ కార్యాలయంను ప్రారంభించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



జగదీశ్వర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న జగదీశ్వర్ గౌడ్ తదితరులు



తులసివనం గేటెడ్ కమ్యూనిటీలో ఎన్నికల ప్రచారంలో..

కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

పటాన్‌చెరు: కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం పూర్తిగా అంధకారమవుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని గోకుల్‌నగర్‌లో ఆదివారం రాత్రి యాదవుల ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో యాదవుల సంక్షేమానికి నిధులు కేటాయించి సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. యాదవులు ఆర్థికంగా ఎదిగేందుకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్ వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. పటాన్‌చెరు పట్టణంలో యాదవుల కోసం ఆత్మగౌరవ భవనాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, సపానదేవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, శ్రీకాంత్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, యాదవ సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..

పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని రాఘవేంద్రకాలనీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాబుల్‌రెడ్డి, కార్మిక సంఘం నాయకులు భిక్షపతి, వెంకట్‌రావు, జహంగీర్ పాల్గొన్నారు.



జిన్నారంలో రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

అవయవ దానం.. నలుగురికి జీవితం



శ్రీపతి శ్రీనివాస్ (ఫైల్)

గచ్చిబౌలి: తాను చనిపోతూ నలుగురి ప్రాణాలు నిలిపాడు. సాక్షి దిన పత్రికలో ఏడీవీటి విభాగంలో 16 ఏళ్లుగా సీనియర్ ఆఫీసర్‌గా శేరిలింగంపల్లి జోన్‌లో పని చేస్తున్న శ్రీపతి శ్రీనివాస్‌కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. శ్రీనివాస్ బ్రెయిన్ డెడ్‌గా డాక్టర్లు ధృవీకరించారు. సోమవారం తుది శ్వాస విడిచారు. శ్రీనివాస్ అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. కిమ్స్ ఆస్పత్రిలో గుండె, లివర్, రెండు కిడ్నీలు దానం చేశారు. సేకరించిన అవయవాలతో నలుగురికి ప్రాణం పోసే వీలుందని కిమ్స్ వైద్యులు తెలిపారు. శ్రీనివాస్ మృతదేహన్ని మియాపూర్ లోని నివాసానికి తరలించారు. సాక్షి డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి, శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి ఎం.రవి కుమార్ యాదవ్, విజేత సూపర్ మార్కెట్స్ చైర్మన్ జగన్‌మోహన్ రావు, సాక్షి ఏడీవీటీ సీనియర్ మేనేజర్ వెంకటేష్, శేరిలింగంపలి ఆర్సీ ఇంచార్జీ మాధవరెడ్డి, సాక్షి ఉద్యోగులు తదితరులు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండలం, జీలకుంట గ్రామంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.